# "ఈ కష్టతరమైన పరిస్తితులయందు దేవుని పై నమ్మకము కలిగి ఉండుట".

**కరోన సంక్షోభము యొక్క పరిణామములపై ముఖ్య అపోస్తులులైన జాన్ లుక్ స్నైడర్ గారితో ముఖా- ముఖి.**

*జురిక్. ఇటీవల కాలములో ప్రతి ఒక్కరి మనస్సు  కరోన మహమ్మారి అను విషయము పైనే ఉన్నది. ప్రతి రోజు మనకు నివేదికలు చెడు వార్తలను తీసుకొని వస్తున్నాయి. దీనిని గూర్చి న్యూ అపోస్తోలిక్ చర్చి యొక్క ముఖ్య అపోస్తులులు ఏమి చెప్పా దలుచు కున్నారు ? దేవునిలో నమ్మకము కలిగి ఉండుడని తమ సహోదర సహోదరిలతో విజ్ఞప్తి చేయుచున్నారు*

**ముఖ్య అపోస్తులులైన స్నైడర్ గారు , ఈ కరోన సంక్షోభము ప్రపంచ వ్యాప్తముగా ప్రజలను ఊపిరి బిగబట్టుకునేటట్టు చేయుచున్నది. ఈ రోజు వరకు, అన్ని ఖండాలలోని అనేక ప్రజలు ఈ వ్యాధి బారిన పడ్డారు మరియు అనేకులు మరణించారు. వీరి కొరకు ఆదరణ కలిగించు సందేశము మీ యొద్ద నున్నద?**

ఈ సంక్షోభాన్ని నేను చాల తీవ్రంగా తీసుకుంటున్నాను . అంతర్జాతీయ అంచనాల ప్రకారం  దాదాపు 11400 ముందుగానే కరోన వైరస్ ప్రభావానికి గురై చనిపోయారు, మరియు ప్రస్తుతానికి ఇంచుమించు 275000 ఈ వ్యాది బారిన పడ్డారు. (21 మార్చి 2020 నాటికి; అంకెల కొరకు https://coronavirus.jhu.edu/map.html) చూడుము. మరియు దురదృష్టవష్యత్తు ఇంకా అనేకులు బలి అవుతారు. ప్రభావితమైన వారి బాధలో మనము పాలుపంచుకుందాము మరియు వారి కొరకు ప్రార్ధన చేద్దాము! ప్రజలకు సహాయము చేయడానికి ముందు వరసలో ఉన్న నిభద్దత గల వ్యక్తులందరికీ మేము కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. ఈలాంటి పరిస్తితులలో  ఎంత మంది ప్రజలకు సహాయము చేయటానికి ముందుకు వస్తారో చూడడానికి ఎంతోఅందముగా నున్నది.

ప్రాముఖ్యముగా, కొన్ని సమయములలో మన సభ్యులు ఎవరైతే తీవ్రమైన భాదలను గతములో అనుభవించారో  వాటి నుండి మనము నేర్చుకోనగలము:

- నా ప్రణాళిక ప్రకారము, రానున్న వారము నేను ఇండోనేసియాలో ఉండవలసియుండెను. ఆ దేశములో రెండు భూకంపములవల్ల 2500 మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ ద్వీపము యొక్క నివాసుల  అదృశ్యమైన ఈ అపాయము నుండి తమను తాము కాపాడుకొనుటకు  ఎలాంటి అవకాశము లేకపోయెను.
- ఫ్రాన్సులో కర్ఫ్యూ మూలంగా నేను ఇంటి వద్దే ఉండవలిసి వచ్చింది, దాని ఫలస్వరూపము  నేను కూడా నిరాశ చెందుతాను. ఆఫ్రికాలోని వలస శిబిరాలలో కొన్ని వందల వేల మంది ఉన్నారు, అందులో మన సభ్యులు కూడా ఉన్నారు. అక్కడ వారు ఇంచుమించు  నిర్బందములో ఉన్నట్లుగానే ఉన్నారు.
- దురదృష్టవష్యత్తు చాల చోట్లలో ఈ కరోన సంక్షోభము భయంకరమైన ఆర్ధిక పరిణామములు కలగచేస్తుంది. మరియు- ఎప్పటిలాగే మొదటిగా చాలీ చాలక ఉన్నవారిపైనే ప్రభావము చూపుతుంది. ఇది నన్ను తీవ్రమైన ఆందోళనకు గురి చేస్తుంది! ఇక్కడ నేను కసాయి ప్రాంతములోని (డెమోక్రాటిక్ రిపబ్లిక్ అఫ్ కాంగో) 75000 సభ్యులు ఎవరైతే 2017 వ సంవత్సరములో, ఒకే వారములో సమస్తమును కోల్పోయారో వారిని జ్ఞాపకము చెయ్యకుండ ఉండలేను. వారు ఇతర దేశాలకు లేదా అడవుల్లోకి పారి పోయారు.
- ఆవును, మనము ఇకమీదట డివైన్ సర్వీస్ కొరకు కూడుకోనలేము అనునది నిజమే. ఈ విషయము భాదను కలిగిస్తుంది. ఐనప్పటికీ, కొన్ని వారల క్రితము నేను పశ్చిమ ఆఫ్రికాలోనున్నప్పుడు జరిగిన
- విషయాన్ని జ్ఞాపకము చేయుచున్నాను. అక్కడి క్రైస్తవులను కేవలము డివైన్ సేర్విసుకు హాజరైనందుకు చంపబడ్డారు.

- రష్యా లేదా పసిఫిక్ లోని సుదూర ద్వీపాలలో ఉన్న మన సహోదరులను జ్ఞాపకము చేసుకోనుచున్నాను.వారికి పరిశుద్ధ ప్రభు భోజన ఆచరణతో సాధారణమైన డివైన్ సర్వీస్ లో పాలు పొందే అవకాశము కొన్ని వారాలకో, బహుశ కొన్ని నెలలకో దొరుకుతుంది.
- కరోన సంక్షోభము యొక్క ప్రాధాన్యతను తగ్గించు నిమిత్తము నేను ఈ మాట చెప్పడము లేదు కానీ, దానికి ప్రతికూలంగా; ఇటువంటి పరిస్థితులలో ఆయా దేశాల్లో నివశిస్తున్న మన సహోదర్ సహోదరిలానుండి మనము నేర్చుకోనవలేనని పిలుపునిస్తున్నాను. ఇటువంటి సవాళ్ళు ఉన్నప్పటికీ వీళ్ళు ఇంట ధృడముగా ఎలా ఉండగలుగుతున్నారు? ఎందు చేత అనగా – వీరు క్రిస్తులో వేరుపారినవరై ఉన్నారు. ప్రభువు పట్ల వారి ప్రేమే వారి రహస్యము! ఈ రోజు మనము అనుభవిస్తున్న ఈ కష్టతరమైన పరిస్థితులలో, కొన్ని వారల క్రితం మన ఆలోచనలను ఆక్రమిన్చుకొని ఉండి భారముగా నున్న వివిధ విషయములు హటాత్తుగా పూర్తి ప్రాముఖ్యతను కోల్పోయి ఉన్నాయని తెలుసుకొనిఉన్నము. ఇప్పుడు క్రీస్తుతో మన సంభందమును కాపడుకోనుటయే మన మనస్సులో ఉన్న ప్రాముఖ్యత.

దేవుని పట్ల ఉన్న మన ప్రేమయందు మనము స్థిరముగా ఉందాము. ఆయనను ప్రేమించు వారికి ఎల్లప్పుడూ సహాయము చేయుటకు ప్రభువు ప్రత్యేకమైన మార్గములు ఎంచుకుంటాడు. దేవుని ప్రేమించు వారికి సమస్తమును సమకూడి – ఈ కరోన సంక్షోభము కూడా -మేలు కలుగుననే – దేవుని ఈ వాగ్ధానము నిరంతరము నిలిచి ఉండును (రోమ 8:28)

**ఈ సమయమందు మీరు కూడా ప్రయాణించుటకు అనుమతి లేదు. తదుపరి రెండు వారములను మీరు ఏ విధముగా చూస్తున్నారు ?**

అధికారులు మన పై విధించిన ఆంక్షల కారణంగా, ప్రణాళిక చేయబడిన ప్రయాణాలన్నియు రద్దు చేసుకోవలసి వచ్చింది. ప్రస్తుతానికి, తదుపరి పరిస్థితులు ఎ విధముగా వివృత్తముతాయో ఎ ఒక్కరికి తెలియదు. కాబట్టి పరిస్థితులకు అనుగుణంగా అందరిలాగే నేను కూడా సర్దుకు పో వలసిందే – కానీ నేను ధైర్యము లేదా నిరీక్షణ లేని వాడను కాను : దేవుడు మనతో ఉన్నాడని నాకు తెలుసు మరియు ప్రాముఖ్యముగా కష్టతరమైన పరిస్తులలో తన బిడ్డలను ఆయన విడచిపెట్టడు. దిర్యముగా నుండుము: పరిస్థితులు మారిపోవును.

**సంఘపరమైన జీవితము వాస్తవుముగా స్తంభించి పోయింది. డివైన్ సర్వీసులు జరుపబడు అవకాశములు అరుదుగా కనబడుచున్నవి. మన సహోదర సహోదరిలకు మీరు ఎలాంటి సలహా ఇవ్వ దలుచుకున్నారు?**

ఇంటి యొద్ద ఉండి పరిస్తితులను ఉత్తమముగా వాడుకోండి. సాధ్యమైన చోట జిల్లా అపోస్తలులు మన సభ్యుల కొరకు ట్రాన్స్మిషన్ ద్వార ఇంటినుండే డివైన్ సర్వీసులు పొందుకునే ఏర్పాట్లను నిర్వహిస్తున్నారు. ఇటువంటి పరిస్తితులను దేవుడు ఎందుకు అనుమతించాడో మనకు తెలియదు. కానీ ఈ ఆత్మీయ లేమి యొక్క సమయము, మనకు సేవకులు, డివైన్ సర్వీసులు మరియు పరిశుద్ధ ప్రభు భోజనము ఎంత ప్రముహ్యామైనవో , మునపతికంటే మరి ఎక్కువగా తెలుసుకొనుటకు సహాయపడతాయను నిశ్చయతను కలిగియున్నాను .

**మరియు కేంద్రిక్రుతమైన ఈ ట్రాన్స్మిషన్ సేర్విసులలో పరిశుద్ధ ప్రభు భోజన ఆచరణ ఉండదా?**

అవును అది సరైనది. ఈ డివైన్ సర్వీసులు సాధారణ క్రమము అనుసరించి పరిశుద్ధ ప్రభు భోజనము యొక్క ఆచరణ లేకుండా జరిగించబడును. వేల కొద్ది ఇతరులు పరిశుద్ధ ప్రభు భోజన ఆచరణ లేకుండా డివైన్ సర్వీస్ లో పాలుపొందుతున్నారు కాబట్టి కేవలము కొద్ది మంది సభ్యులతో పరిశుద్ధ ప్రభు భోజనమును ఆచరించుట సరికాదు.

**డివైన్ సేర్వీసులయందు మన మృతుల కొరకు ఇచ్చు సంస్కారము; అనగా కోరిక కలిగిన ఆత్మల పక్షమున ఇద్దరు ప్రతినిధులు తీసుకొను వేఫర్ ఇప్పుడు కూడా అందించబడ వచ్చును కదా?**

ట్రాన్స్మిషన్ ద్వారా వీక్షిస్తున్న సభ్యుల పక్షమున నిర్వాహకుడు పరిశుద్ధ ప్రభు భోజనము పంచిపెట్టు విధానము యొక్క సలహాను ; కొంత మంది సహోదర సహోదరిలు కొద్ది రోజుల క్రితమిచ్చారు. జాగ్రతగా విచారించి మరియు ఈ వ్యాధి ద్వార ముందుగ ప్రభావితమైన యూరోప్ యొక్క జిల్లా అపోస్తులులతో సంప్రదించిన తరువాత – ఈ సలహాను పాటిన్చాకుడదని నెను నిర్ణయించుకున్నాను.

**అలా ఎందుకు చేయకూడదు?**

పరిశుద్ధ ప్రభు భోజనము రక్షణ ప్రభావము కలిగి ఉన్న సంస్కారమైయున్నది. దీనిని గూర్చి మన కేతకిసంలో వ్రాయబడియున్నది(CNAC 8.2.20). మన ప్రస్తుత అవసరతల కొరకు దీనిని పంచిపెట్టు విధానమును ప్రయోగాత్మకముగా అలాగే మార్చలేము. పరిశుద్ధ ప్రభు భోజనము యొక్క పరిశుద్ధతను కాపాడుట అపోస్తలత్వము యొక్క బద్యతలోని భాగమై ఉన్నది – మరీ విశేషముగా, ముఖ్య అపోస్తులుని బాద్యతయియా –యున్నది! మృతుల కొరకు పంచిపెట్టబడు ప్రభు భోజనమును గూర్చి ఆలోచించినట్లయితే, ఈ రక్షణ కార్యములు ఖచ్చితముగా పంచిపెత్తవలెను అని మనము నమ్ముచున్నాము. ఈ విధముగా చేయుటకు, అవతలి లోకములో ఉన్న వారికీ ప్రతినిధులుగా సజీవులను ఉపయోగించుటయే మనకున్న మార్గము. కాని ఈ విధానము సజీవులకు వర్తింపజేయలేము. యాజక సేవకులచే ప్రతీష్టించబడి పంచిపెట్టబడుట ద్వార మనము యోగ్యముగా క్రీస్తు యొక్క శరీరమును తిని ఆయన రక్తమును త్రాగవలెను.(న్యూ అపోస్తోలిక్ చర్చి యొక్క ఏడవ విశ్వాస ప్రమాణము).

**ప్రతిష్టించబడిన వేఫర్ను ముందుగానే లభ్యమగునట్లు చేయుట సాధ్యము కాదా ?**

మన సంఘములో ఎన్నో సవంత్సరములుగా ఈ అభ్యసమును గూర్చి మనము పరిచయస్తులమే: సేవకుడు అందుబాటులో లేనప్పుడు కూడా విశ్వాసులు పరిశుద్ధ ప్రభు భోజనమును ఆచరించుటకు ప్రతిష్టించబడిన వేఫర్ ను వారు పొందుకుంటారు. ఉదాహరణకు, ఎవరైతే ఆత్మీయ సంరక్షణ పత్రికలూ పొందుకుంటారో వారి కొరకు ఈ విధానము ఉపయోగించబడుతుంది. ఐనప్పటికీ, ఈ అభ్యాసము కూడా మినహాయింపుగానే ఉండాలి. విశ్వాసుల సహవాసములో ఆచరించు పరిశుద్ధ ప్రభు భోజన విధానమును ఇది ఎ రీతిగాను ప్రామాణికముగా భర్తీ చేయలేదు. ఒక విశ్వాసి ఇంటినుండే పరిశుద్ధ ప్రభు భోజనము యొక్క ఆచరణ తెరపైన చూస్తుండగా మరో వ్యక్తీ తన పక్షమునప్రతిష్టించబడిన వేఫర్ను తీసుకోనుటయందు, యధార్దమైన పరిశుద్ధ ప్రభు భోజన ఆచరణయందు ఉండే రక్షణ ప్రభావము ఉండదనే విషయము: స్పష్టముగా చెప్పబదవలెను.

**ఐతే మీరు సభ్యులకు ఎలాంటి సలహా ఇవ్వదలుచుకున్నారు ?**

ఈ మహమ్మారి అంతమయ్యే వరకు సభ్యులందరూ పరిశుద్ధ ప్రభు భోజనము లేకుండానే ఉన్డవలిసిఉన్నది అని నాకు తెలుసు. వారి బాధలో నేను పాలుపంచుకుంటాను, అందువల్ల నేను వారి వలె, కర్ఫ్యూ యొక్క తదుపరి సూచనలు వచ్చు వరకు ఇంట్లోనే ఉండవలిసి ఉన్నది. ఐనప్పటికీ ఇ బాధాకరమైన సమయములో, దేవునిలో నమ్మకము ఉంచుదాము. ఆయన్నుప్రేమించు వారి రక్షణ కొరకు ఆవశ్యకమైన వాటిని ఎ విధముగా ఇవ్వాలో ఆయనకు ఎల్లపుద్దును తెలుయును – కాబట్టి మనము దేవునియందు నమ్మకముంచుదుము.

**ముఖ్య అపోస్తులులైన శ్నైడర్ గారు ఈ ఇంటర్వ్యూ కొరకు ధన్యవాదములు.**

© New Apostolic Church International